RNI APTEL / 2006 / 17980

POSTAL REGD. VSP / 142 / 2018 - 2020

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY REGD.NEWS PAPER

PUBLISHED FROM VISAKHAPATNAM.

ఎడిటర్ : వై.కనకరాజు


● christavanaadu@gmail.com ● facebook.com/christavanaadu

Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513

సంపుటి Vol 13 | సంచిక No 16 | 2019 ఏప్రిల్ April 1-15 | పేజీలు Pages 8 | వెల Rate ₹ 5

CHRISTAVANAADU,
P.B.No. : 2, Old Dairyfarm(Po),
Adarsh Nagar,
Visakhapatnam - 530 040.

**యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★**



## పరిశుద్ధుడు

విశ్వవ్యాప్తంగా నేడున్న ఆధ్యాత్మిక గ్రంథాలలో ప్రత్యేక స్థానంలో పరిశుద్ధ గ్రంథముగా క్రైస్తవులు నిత్యము చదువు పరిశుద్ధ గ్రంథం. పరిగణింప బడుతుందనటంలో ఎటువంటి సందేహము లేదు. పరిశుద్ధ గ్రంథంకు గల ఎన్నో ఆధిక్యతలు తెలుసుకుంటున్న కొలదీ తెలుస్తూనే ఉంటాయి. అత్యధికంగా ప్రపంచ భాషలలో ముద్రింపబడిన గ్రంథంగా పరిశుద్ధ గ్రంథం గుర్తింపబడింది. పరిశుద్ధ గ్రంథమే ఎందుకు పరిశుద్ధ గ్రంథముగా మానవుల కియ్యబడిందని ఆలోచిస్తే అది అసామాన్యమైన విషయంగానే కనపడ్తుంది. క్రైస్తవులైతే దాన్ని దైవసంకల్పంగా భావిస్తారు. 2లో



మంచివారు దూరం కావడం, చెడ్డవారు దగ్గర కావడమే దు:ఖానికి నిదర్శనం
**డా.చాగంటి కోటేశ్వరరావు**



సైతాను అన్నీ దోచుకోగలడేమోగాని నీకు దేవునికి మధ్య ఉన్నసంబంధాన్ని మాత్రం దోచుకోలేడు
**- సామ్యూల్ ఆర్.పట్టా** హైద్రాబాద్



మనుష్యుల్ని చదివినవాడు వేదాంతి అయినా అవుతాడు లేదా వ్యాపారి అవుతాడు
**రాజేంద్ర ప్రసాద్**
'ఆ నలుగురు' చిత్రంలో

విశాఖపట్నం 'కల్వరి బాప్టిస్ట్ చర్చ్' ఆధ్వర్యంలో

## గ్రేటర్ విశాఖ ఐక్య పునరుత్థాన వేడుకలు



బ్రదర్ ఎ.జెన్నీ క్రిష్టాఫర్

ఈస్టర్‌నాడు ప్రతియేటా 'గ్రేటర్ విశాఖ ఐక్య పునరుత్థాన వేడుకలు' పేరుతో విశాఖలో ఘనంగా సభ నిర్వహించుట 'కల్వరి చర్చ్' వారికి ఓ ఆనవాయితీగా మారింది. అందులో భాగంగానే ఈయేటా బెంగళూరుకు చెందిన బ్రదర్ ఎ.జెన్నీ క్రిష్టాఫర్ ముఖ్య ప్రసంగీకులుగా సభ జరపనున్నారు. ఏప్రిల్ 21వ తేదీ ఆదివారం సాయంత్రం జరిగే ఈ సభకు ఆర్.కె.బీచ్ వాలీబాల్ గ్రౌండ్స్ వేదిక కానుంది.



**ఒక్క ఛాన్స్ – బ్రదర్ అనిల్**

సామాజిక సేవలో..
**'శ్రీ మైలాబత్తుల రాజరత్నం మెమోరియల్ చారిటబుల్‌ట్రస్ట్'!**



8లో


అత్యాధునిక సదుపాయాలతో... బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి

## నూతన భవన ప్రారంభోత్సవం!




<u>విశాఖపట్నం :</u> విశాఖపట్నంలో బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి స్థలంలోనున్న పాత భవనాన్ని నిర్మూలించారు. ఆ స్థలంలో అత్యాధునిక సదుపాయాలున్న హొటల్‌తోబాటు బైబిల్ అమ్మకాల కేంద్రాన్ని ప్రారంభించారు. సొసైటీకి సంబంధించి జాతీయ, రాష్ట్రీయ నాయకులతోబాటు స్థానిక నాయకులూ ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. హొటల్లో క్రైస్తవులకు ప్రత్యేక రాయితీలతో రూములు, కాన్ఫరెన్స్ హాలుతోబాటు భోజన సదుపాయాలూ అందిస్తామని చెప్పుకొచ్చారు.

## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎంపి, ఎమ్మెల్యే ఎన్నికలు







తెలంగాణలో ఎంపి ఎన్నికలు, ఆంధ్రప్రదేశ్‌లో ఎంపిలతో బాటు ఎమ్మెల్యే ఎన్నికలు జరిగాయి. సంక్షేమ కార్యక్రమాలతో టిడిపి ప్రచారంగావిస్తే, నేను విన్నాను.. నేను ఉన్నాను అని జగన్, స్వచ్ఛమైన పాలనకై పవన్‌లకు ప్రచారాస్త్రాలుగా మారాయి. కాబోయే ముఖ్యమంత్రి ఎవరో తెలియాలంటే మే నెల 23 తారీఖు వరకు ఆగాల్సిందే!

## శ్రీమతి ఆశాజాన్‌కు అవార్డ్..!

<u>హైద్రాబాద్ :</u> గ్లోబల్ గ్లోరియస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో జరిగిన 'ఇంటర్నేషనల్ ఉమెన్స్‌డే సెలబ్రేషన్స్' జరిగాయి. అందు విజయనగరానికి చెందిన శ్రీమతి ఆశాజాన్ సమాజానికి అందిస్తున్న సేవల్ని కొనియాడారు. 'ఉత్తమ మహిళ' అవార్డును అందుకున్నారు. వేదికపై సన్మానాన్ని అందుకుని మరింత విస్తృతంగా సేవలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు శ్రీమతి ఆశాజాన్. అందుకు తమ వంతు కృషి చేస్తామనీ అన్నారు. శ్రీమతి ఆశాజాన్ విజయనగరంలో ప్రముఖ సంఘమైన సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్ సెక్రటరీ డా.ఆర్.ఎస్.జాన్‌కు శ్రీమతి.






ఫ్లాష్.. ఫ్లాష్!

## ఏప్రిల్ 20వ, తేదీన 'రన్ ఫర్ జీసస్'

ప్రతీయేటా జరిగేటట్లే ఈ యేడాదీ 'రన్‌ఫర్ జీసస్'ను జరుప నిశ్చయించారు విశాఖ క్రైస్తవులు. అందుకు సంబంధించి 13వ, తేదీ ఉదయకాలాన గెట్ టుగెదర్ జరిపారు సియంజాక్ అధ్యక్షులు రెవ.డా.అనిల్‌పాల్. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని క్రైస్తవ నాయకులకు, సేవకులకు, విశ్వాసులకు పిలుపిచ్చారు పాల్గొన్నవారు.




**అనేక రకాలుగా క్రైస్తవుల్లో.. క్రైస్తవేతరుల్లో గుర్తింపు పొందిన వారి బోధల్లోనున్న వాక్య వ్యతిరేకాలను వాక్యానుసారంగా ఖండిస్తూ, సత్యమేంటోనన్నది నిర్ద్వంద్వంగా నిరూపించే వివరణలతో మరో క్రొత్త శీర్షిక ఏప్రిల్‌నెలనుంచి...**

దుర్బోధలపై
**క్రైస్తవనాడు**
**'సత్యాగ్రహం!**
...క్రైస్తవులు మోసపోకుండేందుకు..!

ఈ శీర్షికలో..


● పాఠకులైన మీరు కూడా మీకు తెలిసిన దుర్బోధలను వాక్యానుసారంగా ఖండిస్తూ మాకు పంపితే.. ఆ యా బోధకుల ఫోటోలతోబాటు మీ ఫోటోలనూ ప్రచురించగలం.

● ఈ శీర్షిక ద్వారా వాక్యానుసారంగా ఖండించబడిన బోధకులు తమ బోధల ద్వారా ఇతర బోధకుల బోధల్లోగల అసత్యాలను ఖండించిన సందర్భాలెన్నో! ఆ యా వివరాలనూ మీకందించగలం. అందువల్ల మా నిష్పక్షపాత వైఖరి విశదం కాగలదు. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి అందుకు దేవునికి స్తోత్రము. 'క్రైస్తవనాడు' కొరకు ప్రార్థిస్తూ, సహకరిస్తున్న మీ అందరికి వందనాలు - బ్రదర్ వైకెయార్ (హొలీ బైబ్లిసిస్ట్)



**బోధకులు 'హల్లెలూయ' అంటే ఏమౌతుంది! పి.జె.స్టీఫెన్ పాల్ విచిత్రమైన బోధ!**

అనేకమంది ఎదురుచూస్తున్న ఈ బోధ గురించి వివరణ ఏప్రిల్ 16-30 'క్రైస్తవనాడు'లో పాఠకులు తప్పక చదవగలరు. సత్యాసత్యాలను ఎరుగగలరు. వాక్యానుసారంగా వివరించబడే ఆ యా విషయాలను వీలున్నంతమట్టుకు మరనేకులతో పంచుకోగలరనీ పాఠకులను కోరుతున్నాం.



# పరిశుద్ధుడు

(మొదటి పేజీ తరువాయి)

ఇంతకూ క్రైస్తవులమైన మన దగ్గర పరిశుద్ధ గ్రంథం రూపంలో ఉన్న పుస్తకం పరిశుద్ధమైనదా లేక అందున్న దేవుడు, ఆయన వాక్యం పరిశుద్ధమైనవా? అని ఆలోచిస్తే పుస్తకం ఎటువంటి పరిస్థితులలోను పరిశుద్ధమైనది కాదు సుమా ! అందున్న దేవుడును ఆయన కుమారుడు వెరసి మన ప్రభువైన యేసుక్రీస్తు (వాక్యం) మాత్రమే పరిశుద్ధులుగా మనం భావించాలి. ఇక్కడే ఒక విమర్శ సర్వసాధారణంగా మనకు వినబడుతుంది. దేవుడు పరిశుద్ధుడంటే ఎవరికీ అభ్యంతరం ఉండదు గాని, ఈ విషయంలో యేసుక్రీస్తుని అనేకమంది అనేక రకాలుగా విబేధించుట మనం వింటుంటాం, చూస్తుంటాం. యేసుక్రీస్తుని ఎలా పరిశుద్ధునిగా చెప్పగలం అని పరిశుద్ధ గ్రంథం (చరిత్రలో ఆధారాలు గల గ్రంథం) ను పరిశీలిస్తే... ఆయన పుట్టుటలో పరిశుద్ధత, తల్లిదండ్రులకు లోబడి జీవించు విధానంలో పరిశుద్ధత కనపడ్తుంది. యవ్వన ప్రాయంలో కూడా దైవచిత్తాన్ని నెరవేర్చుటలో ఆయన అనుక్షణం తపించే విధానంలో ఎవ్వరూ ప్రశ్నించలేని పరిశుద్ధత. తన మూడున్నర సంవత్సరాల దేవుని రాజ్య స్థాపనా సువార్త ప్రకటనలో ఎటువంటి ప్రలోభాలకు, మారణకాండలకు, యుద్ధాలకు, శరీరేచ్ఛలకు లోనుకానటువంటి పరిశుద్ధత. ఈ విషయాల్లో విమర్శకుల, మన జీవితాలెలా ఉంటున్నాయో ఒకసారి పరీక్షించుకొనుట సమంజసం. మానవుల పాపాలను కడిగివేయుటకు తన స్వరక్తాన్ని శిలువలో చిందించుటలోనూ, తద్వారా దైవ సంకల్పాన్ని ఇష్టంగా నెరవేర్చుటలోనూ తేటగా అగుపడే పరిశుద్ధత ఆయనకే సొంతం. శిలువ యాగంలో విపత్కర పరిస్థితులలో కూడా ఒక తల్లికి బిడ్డగా ఆయన తన తల్లిని శిష్యునికి అప్పగించుటలో చూపిన మానవోత్కృష్టమైన పరిశుద్ధత ఆయనది. అటువంటి పరిస్థితులు లోకంలో ఎవరికైనా ఎదురైతే ఏం చేస్తారు? ఆయనలా చేయగలరా? ఆలోచించండి! నేడు మనమెలాంటి జీవితం గడుపుతున్నాం. మన తల్లిదండ్రులెక్కడున్నారు. ఆ శిలువలో ఇష్టంగా తన ప్రాణం మనందరి పాపాల ప్రాయశ్చిత్తం కొరకు పెట్టునప్పుడు కూడా ఆయన గూర్చి " లేఖనం నెరవేర్చునట్లు" అని వ్రాయబడింది. శిలువపై నిస్సహాయస్థితిలో (దేవుడు చెయ్యి విడువగా) కూడా లేఖనాలను గుర్తించుకొనే విధానం అందరికి మార్గదర్శకం. లేఖనాల ను నెరవేర్చు అట్టి విధానం మానవులకు అసాధ్యమనిపించక మానదు. అయినా ప్రయత్నిస్తే సఫలీకృతులగుటకు అవకాశ ముంటుంది. నిస్వార్ధంతో ఆ విధంగా మనము చేస్తే దేవుడే మనకు సహాయకుడై మనచే అట్టి కార్యాలను చేయించగలరు అని నమ్ముటయే విశ్వాసం. ప్రభువైన యేసుక్రీస్తు సిలువపై ఉన్నప్పటి పరిస్థితుల్లో ఇప్పుడు ఎవరైనా ఉన్నారా? లేరనే చెప్పొచ్చు.

మనమేం పరిస్థితుల్లో ఉన్నాం? మనకెంతవరకు లేఖనాలు గుర్తున్నాయి. ఎంతవరకు లేఖనాలను నెరవేర్చుటకు ఇష్టపడుతున్నాం? ఒక్కసారైనా మనజీవితాలలో ఆలోచిస్తున్నామా? మనలో అనేకులు సంవత్సరానికొకసారే దేవుని కార్యాలు గుర్తుంచుకొనేవారిగా కనబడ్తున్నారు. ఆయన శిలువపై చేసిన కార్యం మనదైనందిన జీవితాలలో అనుక్షణం గుర్తుంచుకోదగినది. ఆ కార్యమే ఆయన ఇష్టపడి చేయకపోతే నేడు ఆయన్ని లోక రక్షకునిగా మనం ప్రకటించుట దుస్సాహసమే.

తన మూడున్నర సంవత్సరాల సువార్తా జీవితంలో ఆయన చూపిన ప్రేమ, కనబర్చిన సహోదరభావం అనుదినం అనుక్షణం మన జీవితాలలో కనబర్చాలి.

లేకపోతే క్రైస్తవులుగా మనం పిలువబడుటకు అర్హులమా ? అని అనిపించక మానదు. ఆదివారం. మిగతా రోజుల్లో కూటములందును, ఎల్లప్పుడును ఆయనను మనకన్నీ అను గ్రహించమని అడుగువారిగా మాత్రమే మనముంటే ఆయన దృష్టిలో (లేఖనానుసారంగా) మనం వ్యర్ధంగా మిగిలిపోతామనుటలో ఎటువంటి సందేహ మక్కరలేదు. ప్రభువైన యేసుక్రీస్తు తన జీవితకాలంలో నెరవేర్చిన వాటిని తెలుసుకొనుటకు మన చేతిలో పరిశుద్ధ గ్రంథముంది. అది చదివి ధ్యానించి మనబ్రతుకు కాలంలో అనుసరిస్తే చాలు మనమూ ఆయనలా దేవునికి పిల్లలంగా, ఆయనకు సహోదరీ సహోదరులంగా మారుతామనుట లేఖనానుసారం. ఇంతవరకూ ప్రభువు మనసెరిగి జీవించువారు అనేకులున్నారు. మనలో లేఖనానికి వ్యతిరేకంగా ఏవైనావుంటే మార్చుకొనుటకు ప్రయత్నించి

ఆయన కృపకు పాత్రులగుటకు ఇష్టపడదాం.

మన నుండి తండ్రియైన దేవుడును, ఆయన కుమారుడైన యేసుక్రీస్తును కోరినదదేనని లేఖనాలు స్పష్టీకరిస్తున్నాయి. వారు పరిశుద్ధులుగా లేఖనాలయందు కన్పిస్తున్నారు. అవి చదువు మనమును పరిశుద్ధులుగా ఉండుటకు ఇష్టపడి లేఖనాలను మన జీవితాలలో ఘనపర్చుటకు ప్రయత్నిద్దాం! అందునిమిత్తమే కదా ప్రభువైన యేసుక్రీస్తు సదాకాలం మనకు తోడై ఉంటారని వాగ్దానం చేసారు. లేఖనాల్లో దేవుని కుమారునిగా కనబడినను తన బ్రతుకుకాలంలో ఆయన చూపిన పరిశుద్ధత మనకు మార్గదర్శకం కావాలి. అది ప్రకటించుటలో మన బ్రతుకులను పండించుకోవాలి. ప్రభువు అటువంటి సహాయం మనందరకును దయచేయాలని వేడుకుందాం. ప్రభువైన యేసుక్రీస్తు శక పురుషులని నేడు లోకమంతా తెలుసు. ఆయన్ని బట్టి కాలాలను లెక్కించుటను తెలిసిందే. అటువంటి ఆధిక్యతలు గల ఆయనపై ప్రపంచంలో మరెవ్వరిపై రాని విమర్శలు చేస్తున్నవారు అక్కడక్కడ కనబడ్తున్నారు. కొందరైతే వారి స్వంత ప్రచారం కోసం ఆ విధంగా విమర్శిస్తున్నారని విజ్ఞులు చెప్తున్నారు. ప్రసిద్ధి చెందిన వారనేకులుండగా క్రీస్తుపై మాత్రమే విమర్శలు . ఎవరేమన్నను ఆయనపై వచ్చిన ఎటువంటి విమర్శయూ నిరూపింపబడక వీగిపోతున్నాయి. అన్నిటినీ జయిస్తూ జయశాలిగా యేసుక్రీస్తు పరిశుద్ధతను ప్రపంచానికి తెలియజేయుచున్న పరిశుద్ధ గ్రంథంను క్రైస్తవులు కలిగియుండుట గొప్ప భాగ్యంగా పరిగణించుకోవాలి. ఇవే విమర్శలు ఇంకొకరిపై రాకుండుట మన కన్నులకు ఆశ్చర్యమే. ఒక వేళ వస్తే వారి పరిస్థితిఏమిటనేది కూడా ఆలోచించగదినదే. మనకైతే దేవుడు తన మహా కృపను బట్టి ప్రభువును, పరిశుద్ధులైన యేసుక్రీస్తను తన కుమారుని అనుగ్రహించినందుకు స్తోత్రములు చెల్లిద్దాం ! తండ్రియైన దేవునికి ప్రభువైన యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతా స్తోత్రములు చెల్లించుచున్నాము.

# తెలియని దేవుడు



డా.పి.బి.మనోహర్
తెనాలి

పౌలు అరేయొపగు మధ్య నిలిచి చెప్పినదేమనగా ఏథెన్సువారలారా, మీరు సమస్త విషయములలో అతి దేవతాభక్తిగలవారై యున్నట్లు నాకు కనబడుచున్నది. నేను సంచరించుచు మీ దేవతా ప్రతిమలను చూచుచుండగా ఒక బలిపీఠము నాకు కనబడెను. దాని మీద – తెలియబడని దేవునికి అని వ్రాయబడి యున్నది. కాబట్టి మీరు తెలియక దేనియందు భక్తి కలిగి యున్నారో దానినే నేను మీకు ప్రచురపరచుచున్నాను. – అపొ.కా. 17:22,23.

చాలామంది తాము ఏమి చేయుచున్నారో తెలియకుండా చేస్తున్నారు. ఎన్నికల సమయములో తాము ఓటు వేసే అభ్యర్థి ఎవరో తెలియకపోయిననూ అతనిని తమ నాయకునిగా ఎన్నుకొంటారు. అటువంటి విచిత్రమైన విషయము 1883లో న్యూజెర్సీలోని అలెన్ టౌన్‌లో జరిగింది. ఒక చెక్క బొమ్మను బరిలో నిలబెట్టి అబ్నేర్ రాబిన్స్ అనే పేరుతో నామినేషన్ వేసారు. తన సమీప ప్రత్యర్థి కంటే ఈ బొమ్మకు 7 ఓట్ల మెజార్టీ వచ్చినది.

1938లో విల్టన్ నగరమునకు (వాషింగ్‌టన్ జిల్లా) మేయర్‌గా రిపబ్లిక్ పార్టీ అధ్యక్షునిగా బోస్టన్ కుర్టిస్ అనే వ్యక్తి నామినేషన్ సమర్పించాడు. ఆ నగర్ మేయర్ ప్రజలు ఎవరికి ఓటు వేస్తున్నారు అని తెలియకుండానే వారికి ఓటు వేస్తున్నారని నిరూపించుటకు తన గాడిదను కుర్టిస్ అనే పేరుతో నామినేషన్ వేసాడు. మేయర్ అంచనాను నిజము చేస్తూ ఆ గాడిద పోటీలో గెలిచింది. నేడుకూడ అనేకమంది సృష్టికర్తను పూజించుట మాని సృష్టిని అనగా జంతువులను, పాములను, మనుషులు చేసిన శిల్పములను ఆరాధించుట ఎంతో విచారకరమైన విషయము. ఏథెన్సు నగరములోని అత్యంత విజ్ఞానవంతులైన గ్రీకు ప్రజలు ఒక బలిపీఠమును కట్టారు. ఆ బలిపీఠమునకు తెలియబడని దేవునికి అని నామకరణము చేసారు. పౌలు భక్తుడు వారిని చూచి వారి అవివేకమునకు బాధపడి నిజమైన దేవుడు ఎవరో వారికి తెలియజేసాడు. మృతులలో నుండి యేసు ప్రభువు సజీవుడుగా లేచినందువలన ఆయన మాత్రమే పూజనీయుడు.

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

## పాఠకులకో మనవి!

'క్రైస్తవనాడు' పేపరు మరియు "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" ద్వారా జరిగే సేవలు మరింత విస్తరించి అనేకుల అక్కరలు తీర్చేందుకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం- 'క్రైస్తవనాడు' కుటుంబాలు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు.

***పాఠకులకో విన్నపం :*** 'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్బోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.

• christavanaadu@gmail.com • christavanadu@gmail.com • facebook: christavanaadu
• Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 • Br Y L Raviraju : 9985656511
• Br Y Dhana Raju : 9866113513


**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.

**TELANGANA :** CHRISTAVANAADU C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.

***ఎందుకు?! :***

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక




దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సత్యవాక్య పోరాటంలో... 13వ సంవత్సరం.

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# ఆధ్యాత్మికం మేలు చేస్తుంది



ఆధ్యాత్మికాన్ని వెక్కిరించే తరం నేడు అన్ని చోట్లా కనబడుతోంది. టెక్నాలజీలో వెలిగిపోతున్నామనుకునే కొందరు ఆధ్యాత్మికాన్ని చిన్నచూపు చూస్తూ.. చులకనగాను మాట్లాడుతున్నారు. ఆధ్యాత్మికం ముసుగులో అన్ని మతాల్లోను అరాచకాలు జరుగుటే అందుక్కారణంగా భావించొచ్చు. ఏదేమైనా ఆధ్యాత్మికమన్నది లోకానికి మేలే చేస్తుంది గాని కీడు మాత్రం చేయదు. అదెప్పుడంటే – ఆధ్యాత్మికంగానే బ్రతుకుతూ దేవుని గురించి తెలిపేవారి జీవన విధానంలో దైవత్వం అగుపడినప్పుడు. అలా కనబడాలంటే – **ఆ యా బోధకులు దురాశాపరులై ఉండరాదు. తమ సామ్రాజ్య విస్తరణల కోసం భక్తుల సొమ్మును ఖర్చు చేయ మనసొప్పనివారై ఉండాలి. పక్షపాతం ఏకోశానా కనబర్చనివారై ఉండాలి. ప్రజా శ్రేయస్సుకై నాయకులకే సలహాలిస్తూ వారిని సక్రమ మార్గాన నడపాలి.** అలా వారిని నడపాలంటే వీరి జీవితాల్లో అక్రమాలకు తావివ్వనివారై ఉండాలి. విలాసాలు అంటే ఏంటో ఎరుగని వారిగా బ్రతుకు సాగించాలి. ఎవర్ని పడితే వారిని అడుక్కొనే వారిగాను ఉండరాదు. ఇలా ఎన్నో విధాలుగా వారు మంచి సాక్ష్యంగలవారిగా జీవించాలి. అలాంటివారి జీవితాలే తమ బ్రతుకులో ఇతరులకు దైవత్వాన్ని కనబర్చగలవు. ఇవన్నీ మీకు తెలిసినవే కావచ్చు, తెలియనివీ కావచ్చు! **ఆధ్యాత్మికాన్ని బోధించే వ్యక్తికే ఇట్టి అనేకమైన అర్హతలు ఉండాలంటే మరి మనం పూజించే దేవుడెట్టివాడై ఉండాలో** నన్నది ఆలోచిస్తారనే అనేకుల చర్చల్లోగల సారాన్ని మీకిలా తెలిపా!

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★


**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

| CHRISTAVANAADU | Y.DHANA RAJU |
|---|---|
| Andhra Bank | State Bank of India |
| *Current A/C* : 13 96 111 00 00 00 52 | S/B A/c No.: 34513409917 |
| IFS Code : ANDB0001396 | IFS Code : SBIN0010602 |
| Adarsha Nagar Branch, Visakhapatnam | Vishalakshi Nagar, Visakhapatnam |

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★

ఎచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★


ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



దేవుడు తన సంకల్పం ప్రకారం నరులను భూమి మీద చేసి వారికి ఏవి కావాలో వాటిని ముందుగానే సిద్ధపరిచారని మనం నమ్ముతున్నాం. అలాగే అబ్రహాము విషయంలో కూడా నీవు అనేక జనములకు తండ్రివి అగుదువని దేవుడు పలికారు. వారు బ్రతికున్న కాలంలో వారు ఆ మాటయొక్క నేరవేర్పును సంపూర్ణంగా చూడలేక పోయారన్నది సత్యదూరం కాదు. దేవుడు మాట తప్పని వాడు కాబట్టి తప్పక తన మాటను అబ్రహాము యెడల నేరవేర్చారు. నీకు బిడ్డ పుడతారని చెప్పిన దేవదూతలను శారాయి చూచి నవ్విందని పరిశుద్ధ గ్రంథమందు చూడగలం. గాని పిల్లలు పుట్టేందుకు యౌవ్వనం వృద్ధాప్యం అనేవి దేవునికి అసలు అడ్డురావని వారు గుర్తెరగలేదు. దేవుడు తన సంకల్పాన్ని నెరవేర్చుటకు ఏదైనా చేయ సమర్థులని గ్రహించుటే గొప్ప సంగతి.

అబ్రహాము దంపతులు తమకు పుట్టిన బిడ్డను దేవునిలో పెంచారు. అప్పటికే అబ్రహాముకు వృద్ధాప్యంలో ఉన్నాడు. దేవుడు నా గర్భంనుండి అనేక మంది జనంగాన్ని తయారు చేస్తారని చెప్పిన దేవుని మాట అబ్రహాముకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందనుట నిర్వివాదాంశం. అది ఆయన ఊహించిన సంభవం కాదు. దేవుడు పుట్టిన ఒక్క బిడ్డను ఇచ్చేయమన్నప్పుడు అదేంటి దేవుడు ఇచ్చేయమంటున్నారు మరి అనేక జనంగాన్ని రప్పిస్తానన్నారు కదా మరి దేవునికి ఈ కోరికేంటి అన్న సంశయం అబ్రహాములో మనము ఏకోశాన చూడలేము. కాబట్టే ఈ లోకంలో మనందరికి (విశ్వాసులకు) తండ్రిగా ఓ గొప్ప స్థానాన్ని దేవుని వలన అబ్రహాము పొందగలిగాడు.

దేవుడు బిడ్డను బలి ఇమన్నప్పటికి శారాయి ద్వారా ఒక బిడ్డకు తండ్రిగా ఉన్న అబ్రహాము దేవుని మాటకు లోబడ్డాడు కాబట్టే దేవుడు ఆయనను అనేక జనములకు తండ్రిగా చేసారు. అందునుబట్టి ఆయన అనేక జనములకు తండ్రిగా మన బోటి వారిచే పిలువబడుతున్నాడు.

**తాను విశ్వసించిన దేవుని యెదుట, అనగా మృతులను సజీవులుగాను చేయువాడును, లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడునైన దేవుని యెదుట, అతడు మనకందరికి తండ్రియై యున్నాడు** ★

పై దేవుని వాక్యం అబ్రహాముకు అనేక తరాల తర్వాత యేసు క్రీస్తు తదనంతరం వ్రాయబడినదిగా పరిశుద్ధ గ్రంథంలో చదువుతున్నాం. అంటే అప్పటి వాగ్దానాన్ని దేవుడు మరోసారి యేసుక్రీస్తు శిష్యుడైన పౌలుచే అప్పటి తరము వారికి గుర్తుచేసారు. దేవుని వలన అబ్రహాముకు కలిగిన ఆ ఘనత లోకంలో నాటి నుండి నేటి వరకే కాదు గాని ఈ యుగాంతం వరకు ఉంటుంది. ఈ ఆశీర్వాదం లోకాంతం వరకు అబ్రహాముకు ఉంటుందనుట మన హృదయాలను ఎంతో ఆనందింపజేయాలి.

**దేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు** ★

దేవుడు అబ్రహాము కుమారుడితో ఒక వంశాన్నే ఏర్పరిచారు. చివరకు దేవుడు తనను పరిచయం చేసుకోడానికి కూడా వారి పేర్లను వాడుకున్నారు. అదేమనగా... నేను అబ్రహాము ఇస్సాకు యాకోబు దేవుడను అని లేఖనాల్లో వ్రాయించిన దేవుని మనస్సును చూడగలం. దేవునికి వారి పేర్లను వాడుకొనే అవసరతే లేదు. కాని వారి పేర్లను వాడుకున్నారంటే వారి జీవితంలో దేవునికి వారు ఇచ్చిన గౌరవం, విలువ అంతటిది. ఇది మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. మన జీవితాల్లో దేవుని మాటకు లోబడి ఆచరించాలి.

**కుమారుల కుమారులు వృద్ధులకు కిరీటము.**
**తండ్రులే కుమారులకు అలంకారము.** ★

చూసారు కదా దేవుని లేఖనం. ఆయన మనకు తండ్రి. ఆయనే మనకు అలంకారముగా ఉండాలే గాని ఈలోకంలో ధనం, హోదా, పేరు, పలుకుబడి కాదు. ఆయన అలంకారముగా ఉంటే లోకంలో ఎవరికీ లేని ఘనతను మనకు ఇస్తారన్నది గుర్తించండి. దేవునిలో ఎదిగేందుకు లేఖనాలను ధ్యానించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.

మూఢ బోధలు మానాలి..!

# పరిశుద్ధ స్థలం.. ప్రవేశార్హత?!

- బిషప్ ఎం.ఎ.పాల్



● చెప్పులు వీడాలి అంటారు!
- 'చెప్పులు' విడుచుట అవసరమా? లేక 'చెడుతనం' విడుచుట అవసరమా? ఆలోచించాలి!
● అంగీలు.. అండెన్నో రకాలు. అవి వేసుకునే ప్రవేశించాలా?
- మనుష్యులు కల్పించిన పద్ధతులు, డ్రెస్‌కోడ్‌లతో పరిశుద్ధ స్థలంలో ప్రవేశించుట వల్ల జరిగేది ఏదీ లేదు. 'మీరు మీ పారంపర్యాచారాము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు (మత్త.15:6)' అవన్నీ అనవసర భ్రమల్లోకి మనల్ని తీసుకెళ్తాయి. దేవుని చూడాలంటే 'హృదయశుద్ధి' ఉండాల్సిందే 'హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు (మత్తయి 5:8)' అని యేసు చెప్పారు. ఇది లేనినాడు మనమేమి చేసినా అవన్నీ వృథాయే.. వేషధారణే కాగలదు.

## ఇంతకూ పరిశుద్ధ స్థలమేది? ఎక్కడుంటుంది?

దేవుడు పాత నిబంధన కాలంలో రాయించినవెన్నో నూతన నిబంధన కాలంలో ఉన్న మనకు ప్రామాణికం కావన్నది గమనార్హం. నూతన నిబంధన అంతా రక్షణానుభవముగల ప్రతీవ్యక్తి దేవునికి ఆలయమే అని బోధిస్తుంది. ఓ రకంగా అది హెచ్చరిక. అనగా దేవుడు నీలో నాలో నివశిస్తున్నాడు కాబట్టి మనమెలా జీవించాలో ప్రతిక్షణం వాక్యం మనకు గుర్తుచేస్తుంటుంది. అలా ఉండకపోతే దేవునికి నివాసస్థలముగా మన దేహాలు ఉండుట అసాధ్యం. మనం ఏమాత్రం అపవిత్రతకు తావిస్తున్నా దేవునికి దూరంగా జరుగుతున్నామన్నది నిరంతరం గుర్తుంచుకొని జీవించాలి. దేవుని వాక్యాన్ని నింపుకొనుట ద్వారా అతి పరిశుద్ధ స్థలముగా అనగా దేవుని నివాస స్థలముగా మన హృదయాలు రూపాంతరం చెందుతున్నాయి. మనల్ని అలాంటి స్థితికి చేర్చేది కేవలం మన ప్రభువైన యేసుక్రీస్తు కృపే. పరిశుద్ధాత్మునితో అన్యోన్య సహవాసమే.

**'నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి (1పేతురు 1:14)'** అన్న దేవుని మాట ఓ రకంగా హెచ్చరికకూడాను. అది అతి శ్రేష్టమైన అనుభవములోనికి మనల్ని నడిపిస్తుంది. ఎందుకంటే **'పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు (హెబ్రీ12:14)'** కాబట్టి. యేసు తన రక్తంద్వారా పరిశుద్ధుల్ని చేసి ఇప్పుడు మనల్ని ఇలా పిలుస్తున్నారు. **'పరలోకసంబంధమైన పిలుపులో పాలుపొందిన పరిశుద్ధ సహోదరులారా (హెబ్రీ3:1)'** అని పిలచి సర్వలోకానికి సువార్త చేసే పనిని మనకు అప్పగించారు. ఆ పిలుపును బట్టియే మనం ముందుగా వాక్యం ద్వారా పరిశుద్ధులము గావించబడుతున్నాము. వాక్యమైన యేసు మనల్ని నిరంతరం నడుపుతూ, సంరక్షిస్తూ, క్షేమాభివృద్ధి కలిగిస్తున్నారన్నది ఎల్లప్పుడు మనము గుర్తుంచుకోవాలి. అందుకై కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూనే ఉండాలి. దేవుడు మనకు కలిగిస్తున్న క్షేమాభివృద్ధిని లోకానికి సాక్ష్యంగా కనబరచాలి. దేవుడు మన నుంచి కోరేది అదే. అలా జీవిస్తున్న వారందరి హృదయాలు దేవుని వాక్యంతో నిండుతూ పరిశుద్ధత నుండి అతి పరిశుద్ధతను సంతరించుకుంటాయి. అట్టి పరిశుద్ధ స్థలాల్లోనే దేవుడు తన నివాసము ఏర్పరచుకొంటారు. అలా ఏర్పరచుకోవాలంటే మన హృదయాలను దేవుని వాక్యంతో నింపుతూ క్షేమాభివృద్ధి నొందాలి.. తద్వారానే మన దేహాలను దేవాలయాలుగా పరిశుద్ధాత్ముడే మలుచుతాడు. అలా జీవించుటే మనకు మేలు కలిగిస్తుంది. అనేకుల్ని దేవుని యొద్దకు నడుపుతుంది. ఆ విధముగా అనేక ఆత్మలను రక్షణలోకి నడిపించే మహద్భాగ్యానికి నోచుకుంటాము. అపుడే మనందరము లోకంలో నడిచే దేవాలయాలుగా భాసిల్లగలం. దేవుడట్టి జీవనాన్ని సంపూర్ణంగా ప్రసాదిస్తూ మనందరికి క్షేమాభివృద్ధి కలిగించుగాక! ఈ దీవెన మనలో నెరవేరాలంటే - ప్రార్థనా జీవితము.. వాక్యధ్యానము.. వాక్యాచరణా జీవితము మనకు నిరంతర సాధనమైయుండాలి.

**పరిశుద్ధ స్థలంలోనికి ప్రవేశించాల్సింది ఆయనా? లేక మనమా? పాత నిబంధనలో యాజకులే వెళ్లేవారు. క్రొత్త నిబంధనలో ఆయనే ప్రవేశిస్తున్నారు.**

దేవాలయపు తెర చిరుగుట వలన పరిశుద్ధ స్థలంలో ప్రవేశానికి అర్హత మనందరికీ కలిగింది. పరిశుద్ధ స్థల ప్రవేశానికి పాత నిబంధన వారికైతే పరిమితం. అనగా సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే. అదే క్రొత్తనిబంధనలోనున్న మనకైతే అపరిమితం. అనగా ప్రతిక్షణం.

<u>మన దేహం దేవుని ఆలయం :</u> మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి. - 1 కొరింథి. 6:19,20

'ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలిగియున్నాము. కాబట్టి మీరికమీదట పరజనులును పరదేశులునై యుండక పరిశుద్ధులతో ఏకపట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు. (ఎఫెసీ. 2:18,19)'

దేవుని ఇంటివారైన మనది ఏ డినామినేషన్? లేక ఏ సంఘమనే కట్టడం? ఆలోచించండి! అది డినామినేషన్‌కో, కులానికో సంబంధించినది కాదు.

'క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరుకూడ ఆత్మమూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు. (ఎఫెసీ. 2:20 - 22)'. ఈ వాక్యంలో చెప్పబడినట్లు దేవుని నివాసస్థలంగా మనం కట్టబడుతున్నందుకు దేవునికి స్తుతులు చెల్లిద్దాం.


పాత నిబంధనలోని అతి పరిశుద్ధ స్థలంలో ప్రవేశించుటకు దేవుడు నియమించిన వస్త్రధారణ ప్రధాన యాజకునికి మాత్రమే పరిమితమైనది. అదీ సం॥నకు ఒక్కసారి మాత్రమే. <u>పాతనిబంధన వారు యాజకులు మాత్రమే.</u>
<u>నూతన నిబంధనలో మనం రాజులైన యాజకసమూహం.</u>

# ప్రభుపదసేవ



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

కరుణామయుడేసుని చెంతజేరి - ముకుళితహస్తములతో - శిరసువంచి
కృతజ్ఞతావందనములర్పి - దానధర్మములాచరించు - ॥కరములు - కరములు॥
కల్వరి నాధుని ఉచిత రక్షణ సందేశమును - ఉజ్వలప్రేమను -
ఊరూవాడ సంచరించి సువార్త చాటు. ॥చరణములు - చరణములు॥
కటిక పేదనుగాంచి - ఆదరమున - ఆశ్రయమొసంగి - కనికరమున
జాలి చూపెడి - ॥నయనములు - నయనములు॥
కలుషహరుడు - కరుణానిధి - అఘములన్నియు క్షమియించి - రక్షించునని
విశ్వసించి - హ'దయార్పణగావించెడి - ॥హృదయం - హృదయం॥
కర్మపాపములన్నియు కడిగి - పరమార్థమొసగెడు - శ్రీయేసుని కొరకై
ఇల జీవించెడి - ॥కాయం - కాయం॥
కాంతి ప్రకాశిత మహిమా స్వరూపుని - ప్రతి దినం సేవించి - తరతమ భేదములేక
అందరి కొరకై వేడుకొనెడి - ॥ప్రార్థన - ప్రార్థన॥



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను
పటాపంచలుగావించే... దుర్బోధకులకు చెక్ పెట్టే....?!
అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...

**'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'**

## దేవునికి పక్షపాతం లేదు.. అందరి హృదయాలు ఒకటే!

# హృదయంలో నిండేదేంటి?

మనలో ప్రతి తరంలోను ఒకరికొకరికి మధ్య అనేక భేదాభిప్రాయాలుండుట చూస్తున్నాం. వ్యక్తిగత జీవితాల్లో అభిప్రాయభేదాలుండుట సహజమే! కానీ... దేవుని వాక్యంలోను, సంఘాల నడుమ పద్ధతుల్లోను భేదాలుండుట విన్నవారికి చూసేవారికి అసహజంగా కన్పిస్తాయి. అందువల్ల అనేచోట్ల దైవవాక్య వ్యతిరేక శక్తులు ప్రబలుచుండుట కూడా చూడగలం. దీనంతటికి ఒకేఒక కారణం మనలో అనేకులు లేఖనాలను దైవోద్దేశంతో హృదయాల్లో నింపుకొనకపోవుటేనన్నది నిర్వివాదాంశం. దేవుని వాక్యంలో మానవ హృదయానికెంతో ప్రాముఖ్యముంది. కాబట్టి మన హృదయం ఎలా ఉండాలి? ఎక్కడ ఉండాలి? ఏం చేయాలన్నది ఎరుగుట నేడెందరికో అత్యవసరం. అది ఎరిగిన వారందరూ దేవునిలో ఎదుగుతూ మరనేకులకు ఆదర్శంగా జీవించగలరు.

ముందుగా మన హృదయం ఎలా ఉండాలి? అన్న ప్రశ్నను గూర్చి లేఖనం ఏం చెప్పింది? దేవుడు మనల్ని నిరించేప్పుడు మన హృదయాన్ని ఎలా నిర్మించారో అలానే ఉండాలి. మనం ఎదుగుతున్న కొలది ఆ హృదయంలో దేవుని వాక్యాలే నిండాలి. తద్వారా మన బ్రతుకు పండాలి. దేవునికి పక్షపాతమేమియు లేదని లేఖనాలను బట్టి మన మెరుగుదుము. కాబట్టి పక్షపాత మేమియు లేని దేవుడు భూలోకనివాసులందరి హృదయాలను ఒకేలానే నిర్మించారని లేఖనం సాక్ష్యమిస్తుంది.

**భూలోక నివాసులందరి వైపు ఆయన చూచుచున్నాడు. ఆయన 'వారందరి' హృదయములను ఏకరీతిగా నిర్మించినవాడు. ★**

పై వాక్యాన్ని బట్టి దేవుడు మన (లోకులందరి) హృదయాలను ఏకరీతిగా చేసారని గ్రహించగలుగుతున్నాం. హృదయమనేది మనుష్యుల్లో ఒక ఖాళీ జాగా లాంటిదని గ్రహించాలి. ఆ ఖాళీ చోటులో ఏదైనా నిలుపుకోవచ్చు. అవి మంచి మాటలైనా, చెడుమాటలైనా. ఎందుకంటే మన ప్రభువైన యేసుక్రీస్తు మాటల్లో. హృదయం 'నిండిన' దాని బట్టి నోరు మాట్లాడుతుందని కన్పడుతుంది. కాబట్టి మానవులెవరైనా తమ తమ జీవితాలను నడుపుకొనేందుకు హృదయమన్నదే ముఖ్యమని గ్రహించాలి. హృదయంలో నిండింది మనిషి మస్తిష్కంలో రూపుదిద్దుకొని ఆ మనిషిని నడిపిస్తుందని పరిశుద్ధగ్రంథంనందున్న లేఖనాలను బట్టి గ్రహిస్తున్నాం. అందువల్ల హృదయాన్ని గూర్చి 'లేఖనాలు' ఏం వెల్లడి పరుస్తున్నాయో గ్రహించాలి. వాటిని మన బ్రతుకుల్లో అన్వర్థించుకొని ప్రభువన్నట్లు లోకానికి మనమొక వెలుగులా ప్రకాశిద్దాం. తద్వారా యేసుక్రీస్తు నెరుగని వారెందరికో ఆయనను గూర్చి ప్రకటిద్దాం. తండ్రియైన దేవుని చిత్తాన్ని మన కుటుంబాల్లో సహా మహిమపరుద్దాం. ఇక హృదయాన్ని గురించి....

హృదయమన్నది ఓ ఖాళీగానున్న భాగమని పైన మనం చెప్పుకున్నాం. దాంట్లో ఏవి నింపుకుంటే అవసరానికి వాటినే మనం వాడగలం. కాబట్టి మన ప్రభువైన యేసుక్రీస్తు వారి మాటలను బట్టి మన హృదయాల్లో నింపుకొనే వాటి విషయమై జాగ్రత్త పడదాం. మన హృదయాల్లో ఏవేమి నింపితే మనమనే మాట్లాడతామని చెప్పిన యేసు పలికినదొసారి చదువుతూ ముందుకు సాగుదాం...

**హృదయమందు నిండియుండు దానినిబట్టి నోరు మాటలాడును గదా. ★**

పై వాక్య భావాన్ని బట్టి మన హృదయమనే ధనధిలో దేవుని గూర్చిన మాటలు నింపుకోవాలి. ఎప్పట్నుంచి నింపుకోవాలి? బాలుడుగా ఉన్నప్పట్నుంచే నంటుంది పరిశుద్ధ గ్రంథం. అవి మన నోటనుండి బయటకొచ్చేటప్పుడు మన కుటుంబీకులు, స్నేహితులే గాక వినిన వారనేకులకు ఆదరణతో బలపరుస్తాయి. తద్వారా వారూ దేవునిలో ఎదిగి లోకానికి తమవంతు సేవ తాము చేయగలరు. మరణపర్యంతము దేవుని యొద్దకు తమ ఆత్మను చేర్చుకొను భాగ్యాన్ని పొందగలరు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా చెడువిషయాలతో తమ హృదయాన్ని నింపుకొంటుంటే వారంతకంతకు చెడిపోయి తమ తరమువారికి కంటకులుగా మార్తారనుటకు ఎటువంటి సందేహమును లేదన్న పరిశుద్ధ గ్రంథ పండితుల మాట ఎంతైనా ఆలోచించదగిందే!

# వదరుబోతుల అజ్ఞానపు సవాళ్లు!

■ పరిశుద్ధ గ్రంథంలో తప్పుల్ని ఎవరైనా చూపితే...! వారి మతంలోకి మారిపోతాం! ***ఇదో అజ్ఞానపు సవాళ్!! అలా వారి మతంలోకి మారడమేంటి? విచిత్రంగాకపోతేనూ!!!***

■ పరిశుద్ధ గ్రంథంలో తప్పు చూపలేకపోతే హిందూ మతాన్ని వదలి రావాలి.. నేనే నీకు బాప్తిస్మమిస్తా! ***ఇలా అవతలివారిని పిలవడంమేంటి? యేసు చెప్పింది ఇలాగేనా?!***

■ క్రైస్తవ బోధకులముసుగున ఇలాంటి అజ్ఞానంతో కూడిన చౌకబారు మాటలతో తెలుగు రాష్ట్రాల్లోనున్న ప్రజల మధ్య విద్వేషాలు రేపేందుకు తయారైన వదరుబోతులు ఎక్కువగానే కనబడుతున్నారు. ***అలాంటివారంతా సమాజంలో సువార్త చేయడం మానేసి(?) ఓ గదిలో కూర్చొని మాట్లాడి తద్వారా సోషల్ మీడియాలో కనబడ్డమే ధ్యేయంగా పెట్టుకున్నవారు! అలాంటి వదరుబోతులు తమలాంటి దుందుడుకు స్వభావంగల మరికొందరిని పోగేసుకొని వారికి తెలియకుండానే వారి సొమ్ములు కొల్లగొడుతూ విలాసాలు వెలగబెడుతూ తమ పబ్బం గడుపుకునేవారిగానే కనబడుతున్నారు. అవునో కాదో మీరూ ఆలోచించండి!!***

ఇంతకూ పరిశుద్ధ గ్రంథంలో తప్పులుంటే(!) హిందూ మతంలోకే ఎందుకెళ్లాళి? అదే సరైనదా? మరింకేమతమూ పనికి రాదా? ఆలోచించాలి! తమ గ్రంథంలో తప్పులుంటే.. అది సమాజ హితవుకోరకుంటే.. ఇప్పటి మన పరిస్థితులకు ఏమాత్రం పొసగని విషయాల్ని అది ప్రభోదిస్తుంటే.. అలాంటి దాన్ని వీడితే ఓ అర్థముంటుందిగాని, ఆ వెంటనే ఏదీ పరీక్షించకుండా తనిష్టానుసారం మరో మతాన్ని స్వీకరిస్తాననుట హాస్యాస్పదం. ఎందుకంటే మరి ఆ మతంలో తప్పొప్పులను చూడాల్సిన పనిలేదా? అందులోను పైన చెప్పబడినవేగాక మరికొన్ని సమాజ హితవు కానివి ఉంటే? దాన్నీ విడిచిపెట్టేస్తారా? అలా ఎన్ని విడిచిపెడతారు.. మరెన్నింటిలో చేర్తారు? ఆలోచించాలి!

తమ గ్రంథంలో ఎవరు ఎన్ని తప్పులు పట్టినా లేక ప్రశ్నలు లేవనెత్తినా వాటికి సమాధానం చెప్పగలిగే విధంగా ఆ యా గ్రంథాలున్నాయా లేవా అన్నది పరీక్షించాలి. ఉంటే తగురీతిన సమాధానాలివ్వాలి. అంతేగాని నోటి దురుసుతో విపరీత ధోరణులు కనబరిస్తే ఆ గ్రంథం విలువ పెరుగుతుందా? సాత్వికంతో సమాధానాలిస్తే పెరుగుతుందా? హేతువడుగు 'ప్రతివానికి' సాత్వికంతో సమాధానాలిమ్మని పరిశుద్ధ గ్రంథం ద్వారా దేవుని వాక్యం చెబుతుంటే దాన్ని తోసిరాజని 'తమిష్టానుసారం' వదరుబోతులు మాట్లాడేట్లు మాట్లాడుట క్రైస్తవులనిపించుకొంటున్న వారికి తగునా అన్నదే ప్రశ్న!

ఆధ్యాత్మికత అంటేనే ప్రేమ. అది ఏకోశానా కనబడక డంబంగా మాట్లాడుతున్నవారు, ఆడంబర జీవనానికై సమాజానికి పనికిరాని సంగతులను చెబుతూ అవిష్టపడేవారిని నిలువునా దోచేస్తూ ఆస్తులు పోగేసుకున్నవారు ఆధ్యాత్మికులు కారు.. కాలేరు. ఇది సామాన్యులు సహితం ఎరిగింది. బోధకుల ముసుగులో 'తమ మందని' పెంచుకొంటూ, వారి సొమ్ములతో జీవనోపాధి గడుపుతూ.. దుర్భర సాక్ష్యాలతో బతుకీడుస్తున్నవారుండుట కడు విడ్డూరం. సమాజానికి అలాంటివారి పీడ పోవాలంటే.. విశ్వాసులు.. భక్తులు పేరేదైతేనేం.. వారందరూ జాగూరూకులై ఉండాలన్నది అనుభవజ్ఞులైన అనేకుల మాటల్లోగల భావం. దాన్నే మీకిలా తెలుపుతున్నా.. అవునోకాదో ఆలోచించండి..!

– బ్రదర్ వైకెయార్, హెూలీ బైబ్లిసిస్ట్.

# దేవునితో పోరాడి లోకాన్ని జయించిన యాకోబు



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

స్వార్థమే సారాంశంగా, అబద్ధాలూ, మోసాలే ప్రధానాంశాలుగా సాగిన వక్రజీవితం యాకోబుది. ఆకుకూరల ప్రలోభం చూపించి తన అన్న ఏశావు జ్యేష్టత్వాన్ని, మోసపూరితమమైన కుట్రతో అతని దీవెనలన్నింటినీ కబళించి, ప్రాణభయంతో పరాయిదేశానికి పారిపోయిన నయవంచకుడతను. అక్కడ మేనమామ దగ్గర కొలువులో చేరి అతని ఇద్దరి కుమార్తెల్ని పెళ్ళిచేసుకొని మామను కూడా కొలువులో మోసం చేసి అతన్ని మించిన ఆస్తులు కూడబెట్టి అక్కడా అందరికీ శత్రువయ్యాడు. ఎంతో ఆస్థిని, అంతకు మించిన అశాంతిని కూడా కూడబెట్టుకున్నాడు. చివరికి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తన సర్వస్వాన్ని వెంటతీసుకుని స్వదేశానికి తిరిగివస్తూ, పొలిమేరలోఖ్ల యబ్బోకు రేవు వద్ద ఒక రాత్రి దేవుణ్ణి ఒంటరిగా ఎదుర్కొన్నాడు. అడ్డంగానైనా సరే ఆర్జనే ధ్యేయంగా సాగుతూ వస్తున్న తన జీవితంలోని నిరర్థకతను ఆ రాత్రి దేవుని సన్నిధిలో ఏకాకిగా మోకరించిన అనుభవంలో గ్రహించాడు. లోకానికి చేరువ కావడానికి చేసినన ప్రయాసలో దేవునికి ఎంత దూరమయ్యాడో అతను గ్రహించాడు. లోకమే తనకు కొండంత బలంగా భావిస్తూ వచ్చిన యాకోబు, ఆ రాత్రి ఒంటరివాడిగా దేవునితో గడిపిన సమయంలో దేవుని కోసం లోకాన్ని వదులుకోవడంలో గల శక్తిని అపరిమితంగా అనుభవించి దాన్ని స్వంతం చేసుకున్నాడు. లోకసంబంధమైన సుఖభోగాలతో నిమిత్తంలేని దేవుని ఆశీర్వాదం ఎంత శాంతిదాయకమైనదో, నిత్యమైనదో గ్రహించినవాడుగా 'నన్ను దీవిస్తేతప్ప నిన్ను వదలనంటూ' ఆ రాత్రి దేవునితో పోరాడాడు (ఆది32:28) అతని పోరాట పటిమ చూసి అబ్బురపడిన ప్రభువు అక్కడికక్కడే అతన్ని దీవించి, మోసగాడు అన్న అర్థం వచ్చే 'యాకోబు' అనే అతని పేరు తీసేసి 'ఇశ్రాయేలు' అంటే 'దేవునితో పోరాడేవాడు' అన్న సరికొత్తపేరు నిచ్చాడు. పైగా అతని పోరాటంలో దేవుడు 'మగసిరి'ని కూడా చూశాడు (హోషేయ 12:3). అతని సంతానమే నేడు యూదులుగా పిలువబడుతున్న ఇశ్రాయేలీయులు. ఒక అబద్ధాల కోరులో, మోసగాడిలో, పిరికిపందలో పోరాటవీరున్ని 'మగసిరి'ని, ఒక మహా జనాంగానికి మూలపురుషున్ని చూడగలిగిన అంతర్ నేత్రాలు దేవదేవునివి. లోకానికి మన బాహ్యం మాత్రమే తెలుసుకాని దేవునికి మన అంతర్యం తెలుసు. అందుకే మనల్ని మనం సంపూర్ణంగా ఆయన చేతికి అప్పగించుకున్న మరుక్షణం నుంచి మన జీవితంలో అనూహ్యామైన మార్పులకు అదే నాంది అవుతుంది. లోకాన్ని తన గుప్పిట్లోకి వచ్చేవరకూ అతనికి బోధపడలేదు. మన దైనందిన జీవన ప్రయాసలో 'పొందుతున్నదెంత, పోగొట్టుకొంటున్నదెంత' అన్న అంచనా మనలో ఎప్పుడూ ఉండాలి. మన ఆలోచనలు, పనులు దేవునికి మనల్ని సమీపంగా నడిపిస్తున్నాయో లేక ఆయనకు దూరంగా తరుముతున్నాయో అన్న స్వీయపరిశీలన ద్వారానే పదిమందికీ మనం ఆశీర్వాదంగా మారగలుగుతాము. భార్యనూ, పిల్లల్ని, సంఘాన్ని కూడా మోసం చేస్తూ కుట్రలు, మోసాలు, అబద్ధాలు, స్వార్థమే తన శరీరంలోని ప్రతి కణంలోనూ జీర్ణించుకున్న శాపగ్రస్తమైన జీవితం కేవలం సైతానుకు మాత్రమే ఆనందం కలిగిస్తుంది. కొడుకుల్ని, కూతుళ్ళను ముందుకు తోయడమే లక్ష్యంగా పరిచారకులు సేవచేస్తే కుటుంబం లాభపడవచ్చు. కాని సంఘం, దేవునిరాజ్యం నష్టపోతుంది. ఎంతసేపూ సొంత లాభంపైనే దృష్టి ఉంటే, అందుకు ఎన్ని అడ్డదారులైనా తొక్కితే అలాంటి వారికి, బద్ధింకులకూ తేడా ఎక్కడుంది? పరుగులో ముందుండడం కాదు, పరుగును గౌరవప్రదంగా తుదముట్టించడం ప్రాముఖ్యం.

# దేవుడు – కుటుంబాలకే దేవుడు కట్టడాలకు కాదు!

నీ కట్టడాలను నీవెంతగా ప్రేమిస్తావో అంతకు మించిన ప్రేమ ఆయనచే నిర్మితమైన మన శరీరంపై ఆయనకుంటుంది. కాబట్టి ఆయన మన శరీరాన్ని రక్షించగలరు.. రక్షిస్తారు.. రక్షిస్తూనే ఉన్నారు. దాన్ని నిలబెట్టుకోవాలన్నా, కాపాడుకోవాలన్నా ఆయన ఉగ్రత రాకుండా చూచుకోవాలి. అందుకు చేయాల్సింది చాలా సుళువే. ఆయన వల్ల ఇవ్వబడింది ఆయన కోసం, అక్కరలు గల మరనేకుల కోసం ఈ శరీరంలో మనమున్నప్పుడే ఖర్చు చేయాలి. దేవుని ప్రేమించు వారికిది చాలా సుళువు. కానీ, లోకాన్ని ప్రేమించు వారికి బహుకష్టం. అట్టి వారే తమకివ్వబడినవెన్నో అనుభవించక అర్థాంతరంగా లోకాన్ని వీడుతారు. అందుక్కారణం – వారికి దైవరక్షణ, శిక్షణ లేకుండుటేనన్నది పరిశుద్ధ గ్రంథం చదివి గ్రహించేవారు, ధ్యానించేవారూ ఇట్టే గ్రహించగలరు. ఇందుకు సంబంధించినట్లుండే.. మనుషులకు, వస్తువులకు తారతమ్యాలు తెలిపే ఓ మాటను తెలుగు సినిమాలో చూడగలం. సినిమాలని మనలో అనేకులు అవహేళన చేస్తూ తీసిపారేస్తుంటారు. వీళ్లన్నదే నిజమైతే సినిమావాళ్లకున్నపాటి అవగాహన, దైవజ్ఞానం బోధిస్తున్నాన్న అనేకులకు ఉండకపోవుట కడుశోచనీయమే. సినిమాలోనున్న ఆ మాటేంటో చదివేయండి మరి.

**దేవుడు మనుష్యుల్ని ప్రేమించడానికి, వస్తువుల్ని వాడుకోడానికి సృష్టించాడు. కానీ, మనుష్యులు వస్తువుల్ని ప్రేమిస్తున్నారు. మనుష్యుల్ని వాడుకుంటున్నారు.**

'పిల్లజమిందార్ ' చిత్రంలో నటుడు అవసరాల శ్రీనివాస్ చెప్పిన ఈ మాట ఎంతో ఆలోచింపజేస్తుంది కదా! మరి దేవుని జ్ఞానమైన పరిశుద్ధ గ్రంథం ఇంకెంత ఆలోచింపజేస్తుందో గ్రహించాలి. అందుకే మా ఈ వివరణ.

– బ్రదర్ వై. కనకరాజు.

# దైవారాధన.. సినిమాల్లా తెరపై?!

- సినీ ప్రేక్షకుల్లా మారిన వీక్షకులు. కాదు కాదు.. విశ్వాసులు?!
- ఇదిలానే సాగితే.. అలా తెరలపై కన్పడే బోధకులకే నష్టం?!

**తెలుగురాష్ట్రాల్లో ఈమధ్య దేవున్ని ఆరాధించే విధానంలో అనూహ్య మార్పులు కనబడుతున్నాయి. ఆ సంగతి ఈరోజు మేము ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందువల్ల జరగబోవు పరిణామాలు సంఘానికి కీడు చేయకమానవని పలువురు చెబుతున్నారు. ఆ యా సంగతులను వివరిస్తూ లేఖనానుసారంగా సాగే ఆర్టికల్ రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో పాఠకులు చదువగలరు. సత్యాసత్యాలు తెలుసుకొని దేవున్ని ఆరాధించాలని అనేకుల కోరిక ఆ ఆర్టికల్ ద్వారా తేటతెల్లం కాగలదు. అందు మీకే అనుమానాలున్నా తప్పనిసరిగా ఆ యా సంగతులను మాకు లేఖనానుసారంగా వ్రాసి పంపగలరు - బ్రదర్ వైకెయార్, హెూలీ బైబ్లిసిస్ట్.**

Raj 'n' Raj's Charitable Trust
Regd. No. : 297/2016

## రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ రి.నెం.: 297/2016



మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్థిల్లుతూనే ఉంది. అలా వర్థిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..

మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే.. - బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

Website : rajnrajscharitabletrust.weebly.com
Email : rajnrajscharitabletrust@gmail.com

Living Word Theological College

# LIVING WORD Theological College

Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota,
Chairman, LWT College.



**Offers**
Bachelor of Theology
2 Years Residential Course

**Qualifications**
Born Again & Inter Pass

**Contact for**
Application & Prospectus

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com

Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU
IN PURSUING YOUR CALL


**ఇద్దరు లేక ముగ్గురు!**

నా చిన్నప్పుడు ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలన్నది ఎక్కువగా వినేవారం, సినిమాల్లోనూ, వీధుల్లోనూ దాని తాలూక ప్రకటనలు చూసేవారం. ఇప్పుడేమో సేవకులకు ఇద్దరు లేక ముగ్గురు పెళ్లాలని వింటున్నాం. ఇది కదు దౌర్భాగ్యమంటున్నారు దేవుని నాకొన్ని శేవు జీవనంలో చూసేవారు - బ్రదర్ వై.కనకరాజు, హోలీ వైబ్రెన్స్




They shall become one flesh

# Christian Marriage Bureau
a part of
SAM KUMAR INTERNATIONAL MINISTRIES




## క్రైస్తవ వివాహ సంబంధాల పరిచయం

మీ ముద్దుల కుమార్తెను అపురూపముగా చూసే వరునికొరకు వెతుకుతున్నారా?
మీ ఇంటి పేరు నిలిపే మీ కుమారునికి అనువైన వధువు కోసం వెతుకుతున్నారా?

అయితే మమ్ములను సంప్రదించండి.

దేవుని పరిచర్యలో భాగముగా వందలాది వివాహము చేసి అనేక కుటుంబాలను కట్టి అనేకమందికి ఆశీర్వాదకారణముగా నిలిచి అలుపెరుగని దైవ పరిచర్య చేయుచున్న బిషప్ శామ్‌కుమార్ గారి పరిచర్యలో దిగ్విజయముగా నడుచుచున్న ఈ మ్యారేజి బ్యూరోను సంప్రదించండి.

మీ కుటుంబానికి అన్ని విధములా సరిపడ్డ వధువు/వరుల కోసం ప్రార్థిస్తాము. ప్రయత్నిస్తాము.

మా ప్రత్యేకతలు :
- మీ పిల్లల విషయములు, మీ విషయములు గోప్యముగా ఉంచబడును.
- ప్రార్థనా పూర్వకంగా తక్కువ కాలవ్యవధిలో మంచి సంబంధాలను పరిచయం చేయబడును.
- మీ పిల్లల జీవితము కొరకు దైవజనులు మరియు ప్రార్థనా గోపురం వారు ప్రార్థించెదరు.
- విదేశాలలో ఉన్న వారికి కూడా మంచి సంబంధములు పరిచయం చేయుట మా ప్రత్యేకత

పెళ్ళికి సిద్ధమైన మీ కుమారుని/కుమార్తె
వివరములు మరియు 3 ఫోటోలను వెంటనే
మా మ్యారేజ్ బ్యూరో నెంబర్ 95 81 41 31 15 కు
Whatsapp చేయండి.




www.samkumar.org.in


## యేసు కు సాదృశ్యం ఇదా?!



సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు. కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది పరిశుద్ధ గ్రంథంలో పట్టున్నవారి మాట. అలా చూపుతూ బోధించు వారికి అది తెలిసేదెన్నడో?

*'క్రైస్తవనాడు' పేపర్లో గత కొన్ని సంవత్సరాలుగా ఇవ్వబడుతున్న ఈ ప్రకటనను చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నాం - బ్రదర్ వైకెయార్*

# టీవీల్లోనూ, బహిరంగ సభల్లోనూ బోధిస్తున్న వారికో మాట!

తప్పుడు బోధలు, ఇష్టానుసార బోధలతో క్రైస్తవులను గలిబిలి చేస్తున్నవారెవరిని విడిచిపెట్టం. పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడిన వాటి ప్రకారం వారి బోధలను ఖండిస్తాం. నిజమేంటో తెలియజేస్తాం. టి.వి.ల్లో కనబడే అనేకమంది బోధించేవాటిని గ్రుడ్డిగా నమ్మే అమాయకులైనవారున్నారు. ఆ బోధల మాయలోపడి తమ కష్టార్జితాన్ని వారికిస్తున్నవారున్నారు. అవి అనేకచోట్ల బోధకులకు ఆస్తులుగా మారుతున్నాయేగాని ప్రభువు పరిచర్యకు ఉపయోగపడక దుర్వినియోగం అవుతున్న సంఘటనలు చూస్తున్నాం.. వింటున్నాం. ఈ జాడ్యం బహిరంగ సభల్లో బోధిస్తున్న అనేకుల్లోనూ కన్పడుతుంది. వారినీ విడిచిపెట్టం. తప్పుడు బోధలు నరకానికి మార్గాలని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. ఆ నరకాగ్ని నుండి కొందరినైనా రక్షించాలన్న మా తాపత్రయమే ఇది. రాష్ట్రవ్యాప్తంగానున్న అనేకమంది వాక్యాసక్తిపరుల ఆవేదన కూడాను. – బ్రదర్ వై. కనకరాజు

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ ఒకే పరిమాణంలో ఉన్న ఇనుప గొట్టం, మనిషి ఎముకలను పరీక్షిస్తే ఎముకే బలమైనదని తేలింది.

❖ విటమిన్లలో మొదట కనుక్కొన్నది బి1 విటమిన్‌ని.

❖ బొమ్మలు సేకరించే అలవాటున్న వారిని 'ప్లాంగోనాలజిస్ట్' అంటారు.

❖ ఐదు అచ్చులూ ఉండి, అందులో మూడు అచ్చులు వరసగా వచ్చే పదాలు ఆంగ్లంలో రెండే ఉన్నాయి. అవి... abstemious, facetious.



❖ సగటున 70 కిలోల బరువుండే వ్యక్తి అస్థిపంజరం 13 కిలోలు ఉంటుంది.

❖ స్కాట్లాండ్‌లో కోకాకోలా కన్నా పాపులర్ డ్రింక్.. స్థానికంగా తయారయ్యే ఇర్న్ బ్రూ. ఒకప్పుడు అక్కడ మెక్‌డోనాల్డ్స్ సంస్థ రెస్టారెంట్ తెరిచింది. కానీ, అందులో ఇర్న్ బ్రూ అమ్మడం లేదన్న ఏకైక కారణంతో స్థానికులు ఒక్కరుకూడా ఆ రెస్టారెంట్‌కు వెళ్ళేవారు కాదు.

❖ టర్కీకోడి గుడ్లు పెట్టే గూడును 'క్లచ్' అంటారు.

❖ ప్రపంచంలో ఎక్కువమందికి సాధారణంగా వచ్చే నొప్పి వెన్నునొప్పి అని ఒక అధ్యయనం.

❖ పుట్టిన రెండునెలల తర్వాత కానీ కుక్కలు తోక ఊపలేవు.



❖ ప్రస్తుతం భూమ్మీద 70 లక్షల మంది మిలియనీర్లు ఉన్నారని అంచనా.



❖ ఏదైనా గొప్పగా చెప్పేటప్పుడు 'ఆకాశమే హద్దు (ద స్కై ఈజ్ ది లిమిట్)' అంటాం. ఈ వాక్యానికి మూలం ప్రపంచప్రసిద్ధి పొందిన స్పానిష్ నవల 'డాన్‌క్విక్జోట్'లో ఉంది.

❖ ఎంద్రకాయ(పీత) కొండి విరిగిపోతే దాని స్థానంలో మరో కొండి వచ్చే ఏర్పాటు ఉంది.



❖ జనాభా నిష్పత్తి ప్రకారం ప్రపంచంలోని ప్రతి ఐదుగురిలో ఒకరు చైనీయులే.

❖ ఆవు రోజులో సగటున 13 గంటలపాటు పడుకుని, విశ్రాంతి తీసుకునే స్థితిలోనే ఉంటుంది.

❖ సుమేరు నాగరికత కాలంలో 'బీర్'కు కూడా ఒక దేవత ఉండేది. 'నిన్‌కాశి' అనే పేరుతో ఆ దేవతను కొలిచేవారు సుమేరియన్లు.

❖ 'క్యాట్‌నిప్' అనే మొక్కల ఆకులు పిల్లులపై మాదకద్రవ్యంలా ప్రభావం చూపుతాయి. పిల్లులు వాటి వాసన చూసినా, తిన్నా మత్తులో తేలిపోతాయి.

❖ భూమ్యాకర్షణశక్తిని తప్పించు కోవాలంటే రాకెట్ గంటకు 25 వేలకు పైగా మైళ్ల వేగంతో ప్రయాణించాల్సి ఉంటుంది.



## లోకోక్తులు

❖ తన వృత్తిని పవిత్రంగా, గౌరవంగా భావించే వ్యక్తి ఒక క్షణం కూడా సోమరిగా ఉండలేడు. - గాంధీజీ.

❖ పిల్లల్లో ఏదైనా మార్పుతీసుకురావాలంటే అది పెద్దలను కూడా మార్చగలదా లేదా అని పరిశీలించు కోవాలి. - కార్ల్ జంగ్

❖ అసహనం, బద్ధకం ఈ రెండు ముఖ్యమైన పాపాలు. వీటినుండే మిగతావి ఉద్భవిస్తాయి - ఫ్రాన్జ్ కాఫ్కా.

❖ తెలివైన వారు తెలుసు కాబట్టి మాట్లాడతారు. తెలివిలేని వారు మాట్లాడాలి కాబట్టి మాట్లాడతారు. - ప్లేటో.

❖ ఆత్మవిశ్వా సంతో కృషిచేస్తే అందుకోని శిఖరాలుండవు - అబ్రహాం లింకన్

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


# పిరికితనము



**డా.జాయ్ చెరియన్**
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

నిందలు, హింసలు, కరవు, రోగము ఏదైనా ధైర్యముగా ఎదుర్కోవాలి. కొందరికి అనారోగ్యత సంభవిస్తే ఈ రోగము చంపివేస్తుందని భయపడతారు. భయపడకుండ ప్రార్థన చేయాలి. స్వస్థత దేవునియొద్ద నుండే వస్తుంది. సర్వశక్తిగల దేవుడు, స్వస్థపరచే దేవుడు చిన్న రోగమైన, పెద్ద రోగమైన నిన్ను స్వస్థపరుస్తాడు. ఆయనకు అసాధ్యమైనది, ఆయన శక్తికి మించిన కార్యమేదీ లేదని గ్రహించాలి. ధైర్యముగా ఉండాలి. సమస్యల నుండి తప్పించుకొని పారిపోవడము కాదు. కాని సమస్యలలో ధైర్యముగా నిలబడి వాటిని పరిష్కరించుకొనే శక్తిని పొందాలి. ఈ లోకములో మీకు శ్రమ కలుగుతుంది. అయినను ధైర్యము తెచ్చుకొనుడి; లోకమును జయించిన జయశాలియైన ప్రభువు మనతో ఉండగా భయమెందుకు? పిరికివాడు దేవుని కయిష్టులు. పిరికివాడు దేవుని రాజ్యములో ప్రవేశించరు. కాబట్టి క్రీస్తు యొక్క మంచి సైనికునివలె ధైర్యముతో ముందుకు సాగాలి.

'క్రీస్తుయేసు యొక్క మంచి సైనికునివలె నాతోకూడ శ్రమను అనుభవించుము.' - 2తిమోతి 2:3. అని అపొ.పౌలు తన ఆత్మీయ కుమారుడైన తిమోతిని ఆదేశిస్తున్నాడు. సైనికులు ఏ విధముగా దేశరక్షణ కొరకు పోరాడటానికి సిద్ధముగా ఉంటారో అలాగే విశ్వాసలు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి అపవాదిని ఎదురించుటకు క్రీస్తు యొక్క మంచి సైనికుని వలె పోరాడుతూ ధైర్యముగా సాగిపోవాలి.

*'పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్నిగంధకములతో మండుగుండములో పాలు పొందుదురు; ఇది రెండవ మరణము.' - ప్రకటన 21:8.*

నరకమునకు వెళ్లేదారి జాబితాలో మొదట పిరికివారే ఉన్నారు. పిరికివారు అగ్నిగంధకములతో మండు గుండములో పడతారు. దేవుని దృష్టిలో పిరికితనము మహాపాపము. గొప్పదేవుడిని కలిగియుండి, పిరికివారుగా ప్రతి విషయమును అనుమానిస్తే దేవునికి వ్యతిరేకముగా పాపము చేసినట్లే అవుతుంది. దేవునిపై అచంచలమైన విశ్వాసముంటే నీలో పిరికితనముండదు. అసాధ్యమైన కార్యములను కూడ దేవుడు సాధ్యపరుస్తాడు అని నమ్మాలి. దేవుడి చిత్తానుసారమైన ప్రతి ప్రార్థనకు ఆయన జవాబిస్తాడని విశ్వసించి, ప్రార్థించాలి.

*'ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమనుగూర్చి మీకేదో యొక్క వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి. క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీఉ పాలివారై యున్నంతగా సంతోషించుడి. క్రీస్తు నామము నిమిత్తము మీరు నిందపాలైనయెడల మహిమస్వరూపియైన ఆత్మ, అనగా దేవుని ఆత్మ, మీమీద నిలుచుచున్నాడు గనుక మీరు ధన్యులు.' - 1పేతురు 4:12-14*

ఈ లోకములో శ్రమలు తప్పక కలుగుతాయి. శ్రమలలో పిరికితనముతో భయపడక ధైర్యముగా ఉండాలి. దేవుడు శ్రమలలో మనలను ఒంటరిగా వదిలిపెట్టడు. షద్రకు, మేషాకు, అబేద్నెగోలను అగ్ని గుండములో పడవేసినప్పుడు నాలుగవ వ్యక్తిగా దేవుడు వారి మధ్య ఉండి అగ్నివాసన అంటకుండ వారిని కాపాడాడు. దేవుని బట్టి విశ్వాసులు ధైర్యము తెచ్చుకోవాలి. ప్రతి దానికి భయపడవద్దు. భయపడుట వలన మనుష్యులకు ఉరి వస్తుంది. యెహోవాయందు నమ్మకముంచు వారు సురక్షితముగా ఉంటారు. ఏది జరుగుతుందని నీవు భయపడతావో అదే నీకు జరుగుతుంది. జాగ్రత్త!

*'ఏది వచ్చునని నేను బహుగా భయపడితినో అదియే నాకు సంభవించుచున్నది. నాకు భీతి పుట్టించినదే నామీందికి వచ్చుచున్నది.' - యోబు 3:25*

మనము దేవునికే భయపడాలి. మరి దేనికీ భయపడకూడదు. పిరికివాడు రోజుకు వెయ్యిసార్లు చనిపోతాడు గాని నీతిమంతుడు, ధైర్యవంతుడు ఒక్కసారే చనిపోతాడు. విశ్వాసులకు మరణము కూడ పరలోకమునకు వెళ్లడానికి మార్గమైపోతుంది. శరీరము మట్టిలో కలిసిపోతుంది గాని ఆత్మ దేవుని యొద్దకు వెళు తుంది. విశ్వాసి మరణమునకు భయపడకూడదు.

ఒకరోజు ఒక తల్లి నాకు ఫోన్ చేసి - అమ్మా, మీరు నా కొరకు ప్రార్థించాలి, నేను చనిపోతానేమోనన్న భయం నన్ను కృంగదీస్తుంది అని భయపడుతూ చెప్పింది. నేను గృహమునకు వెళ్లి తలుపు తట్టినప్పుడు పనిమనిషి తలుపు తీసింది. ఆ తల్లి బెడ్‌రూమ్‌లో ఒక మూలకు భయముతో వణికిపోతు కూర్చొని యున్నది. ఆమెకు భర్త లేడు. పిల్లలు ఉద్యోగరీత్యా దూరముగా ఉంటున్నారు. ఈ తల్లి ఎందుకు భయపడుతుందంటే - నేను చనిపోతే నా ఆస్థి అంతా ఎవరి వశమవుతంది? నాకెవరూ లేరు నేను ఒంటరిగా ఉన్నానని దిగులుపడుతుంది. నేను నూనెరాసి ప్రార్థించి ఆమెను కౌన్సలింగ్ చేశాను. దేవుడు ఆమెకు విడుదల ఇచ్చాడు. దేవునికి స్తోత్రం! దేవుడు ఈ లోకమునకు వెలుగుగా ఉండాలని విశ్వాసులను నియమించాడు. ప్రార్థనతో దేవుని వాక్యముతో ఇతరులలో ఉన్న భయమును పారద్రోలాలి గాని మనమే భయపడితే ఎలా? పిరికివారు దేవుని శక్తిని ఆశ్రయించరు గాని కలవరముతో మంత్ర శక్తుల తట్టు, శకునగాండ్ర తట్టు తిరుగుతుంటారు. అయ్యో, అట్టివారికి శ్రమ అని దేవుని వాక్యములో ఉంది. యెహోవాను విడిచి వేరొకని అనుసరిచువారికి శ్రమలు విస్తరిస్తాయి. కాబట్టి పిరికితనము నీలో ఉంటే తొలగించుకోవాలి. దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియ నిగ్రహముగల ఆత్మ నిచ్చాడు.

పిరికివారు పరిశుద్ధాత్మతో నింపబడితే దేవుని కొరకు గొప్ప కార్యములు చేస్తారు. పేతురు యేసుప్రభువుతో 3 1/2 సంవత్సరాలు నడిచాడు గని ప్రభువు సిలువ దగ్గర నిలువలేక యూదులకు భయపడి పారిపోయాడు. ప్రభువు ఎవరో నాకు తెలియదు, నేను అతనిని ఎరుగనే ఎరుగనని ముమ్మారు బొంకాడు. ప్రభువు పునరుత్థానుడయ్యాడని మరియ చెప్పినప్పుడు సమాధి దగ్గరకు వచ్చి చూసి వెళ్లిపోతాడు. ప్రాణభయముతో దాగియుంటాడు. అలాంటి పిరికి పేతురు పరిశుద్ధాత్మ చేత నింపబడినప్పుడు అనేకమైన గొప్ప కార్యములు చేశాడు. ఏ యూదులకు భయపడి పారిపోయాడో ఆ యూదులకు ధైర్యముగా సువార్త ప్రకటించాడు. పేతురు ప్రసంగమునకు ఐదువేల మంది రక్షింపబడ్డారు. యేసుక్రీస్తు నామములో తప్ప మరి ఏ నామములో రక్షణ లేదని నిర్భయముగా ప్రకటిస్తున్నాడు. ప్రభువు కొరకు హతసాక్షిగా మారిపోయాడు. సిలువ దగ్గర నిలబడటానికి భయపడినవాడు ప్రభువు కొరకు తలక్రిందులుగా సిలువ వేయబడ్డాడు. పరిశుద్ధాత్మతో నింపబడితే దేవుకీ భయపడవు. పరిశుద్ధాత్మ సహాయం ద్వారా గొప్ప కార్యములు చేస్తావు.

*'యెహోవా దూత వచ్చి అబీయెజ్రీయుడైన యోవాషునకు కలిగిన ఒఫ్రాలోని మస్తకి వృక్షము క్రింద కూర్చుండెను. యోవాషు కుమారుడైన గిద్యోను మిద్యానీయులకు మరుగైయుండునట్లు గానుచాటున గోధుమలను దుళ్లగొట్టుచుండగా, యెహోవా దూత అతనికి కనబడి - పరాక్రమముగల బలాఢ్యుడా, యెహోవా నీకు తోడైయున్నాడని అతనితో అనగా.'*

*- న్యాయాధి. 6:11,12*

దేవుని చేత ఏర్పాటైన గిద్యోను శత్రువులకు భయపడి గానుగ చాటున గోధుమలను దుళ్లగొడుతున్నాడు. శత్రువులను ఎదుర్కొనే ధైర్యము లేక పిరికివాడుగా ఉన్న గిద్యోనుకు యెహోవా దూత కనబడి పరాక్రమము గల బలాఢ్యుడా అంటూ పిలుస్తున్నాడు. యెహోవా అతనికి తోడైయున్నాడు. గనుక అతడు బలాఢ్యుడే. ఆయన బలహీనులకు బలమిచ్చే దేవుడు, శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేసేవాడు. అందుకే నీ బలహీనతల తట్టుకాక దేవుని బలము తట్టుచూడాలి. అందుకే అపొ.పౌలు - నన్ను బలపరచువానిని బట్టి నేను సమస్తము చేయగలను అంటున్నాడు. కావున దేనికీ భయపడక ధైర్యముగా ఉండాలి.

ఏలియా ప్రవక్త యెజెబెలు రాణికి భయపడుతున్నాడు. ఆమె అతని ప్రాణము తీస్తానని బెదిరిస్తుంది. ఏలియా ప్రార్థన చేస్తే ఆకాశము నుండి అగ్ని దిగివచ్చింది. 3 1/2 సంవత్సరాలు వర్షము కురవకుండ ఆగిపోయింది. తిరిగి ప్రార్థించినప్పుడు వర్షము కురిసింది. ప్రకృతి మీద అధికారముగల గొప్ప ప్రవక్త ఒక స్త్రీకి భయపడి పారిపోతున్నాడు.

*'తాను ఒక దినప్రయాణము అరణ్యములోనికి పోయి యొక బదరీవృక్షముక్రింద కూర్చుండి, మరణాపేక్షగలవాడై - యెహోవా, నా పితరులకంటె నేను ఎక్కువవాడను కాను; ఇంతమట్టుకు చాలును, నా ప్రాణము తీసికొనుము అని ప్రార్థనచేసెను.' - 1రాజులు 19:4*

అంత గొప్ప ప్రవక్త ఇక చాలు నా ప్రాణము తీసుకోమని ప్రార్థన చేస్తున్నాడు. కాని దేవుని దూత అతని యొద్దకు వచ్చి ఆహారము ఇచ్చి అతనిని బలపరచి నీ శక్తికి మించిన ప్రయాణము నీకు సిద్ధముగా ఉంది. భయపడకుమని అభయమిచ్చి, ధైర్యపరుస్తాడు. ఒక్క పూట ఆహారము వలన 40 దినములు ప్రయాణము చేయడానికి దేవుడు శక్తి నిచ్చాడు. నిన్ను బట్టి కాదు నీలోనున్న దేవుని బట్టి ధైర్యము తెచ్చుకొని ముందుకు సాగాలి. నా ప్రాణము తీసుకో, చస్తే బాగుండు అని పిరికివారే అంటారు. అలాంటి పిరికి మాటలు పలుకకుండ నీ దేవుడెంత గొప్పవాడు, ఆయన శక్తి ఎంత గొప్పదో తలచుకొని అట్టి దేవుని కలిగిన నీవు ధైర్యముగా ఉండాలి. పిరికితనమును తొలగించుకోవాలి. భయము, పిరికితనము ప్రతి మానవునిలో స్వాభావికముగా ఉంటాయి గాని దైవశక్తి ద్వారా వాటిని జయించాలి. పిరికితనము నీలో ఉంటే నిన్ను బలహీనుడిగా, చేతకానివాడిగా, అసమర్థుడిగా చేస్తుంది. అందుకే నీలో నుండి పిరికితనము తొలగించుకోవాలి. కొందరు ప్రతి విషయమునకు భయపడుతుంటారు. పిరికివాడు దినమునకు వెయ్యిసార్లు చస్తాడట. విశ్వాసి పిరికివాడుగా ఉండకూడదు. దేనికీ భపపడకూడదు. దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియ నిగ్రహముగల ఆత్మనే యిచ్చాడుగాని పిరికితనముగల ఆత్మనివ్వలేదు.

*'దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమునుగల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనముగల ఆత్మ నియ్యలేదు.' - 2తిమోతి 1:7.*

నీ వ్యక్తిగల జీవితములో, కుటుంబ జీవితములో, సేవా జీవితములో సమర్థవంతముగా ఉండాలంటే పిరికితనమును తొలగించుకోవాలి. దేవునిబట్టి ధైర్యము తెచ్చుకోవాలి. దేవుని వాగ్దానములు, మాటలు జ్ఞాపకము చేసుకోవాలి. ఎప్పుడైతే దేవునిబట్టి ధైర్యము తెచ్చుకుంటావో అప్పుడు దేవుని శక్తి నిన్ను ఆవరిస్తుంది. మనము ఓడిపోయిన వారముగా ఉండము గాని అన్నిటిలో అత్యధిక విజయము పొందుతాము. పరిశుద్ధాత్మ దేవుడు నీకు సహాయకుడిగా ఉండి నిన్ను బలపరుస్తాడు.

దావీదు భక్తుడు అతడికి కలిగిన శ్రమలో ఏడ్చుటకు శక్తిలేనంత బిగ్గరగా ఏడ్చాడు కాని తిరిగి దేవుని బట్టి ధైర్యము తెచ్చుకున్నాడు. శక్తి పొందాడు. అందుకే *'నేను యెహోవాయొద్ద విచారణచేయగా ఆయన నాకుత్తరమిచ్చెను. నాకు కలిగిన భయములన్నిటిలోనుండి ఆయన నన్ను తప్పించెను.' - కీర్తనలు 34:4* అని అంటున్నాడు.

అన్యజనులకు సజీవుడైన జీవముగల నిజదేవుడు లేడు. దేవుని వాక్యము లేనందున సమస్యలతో తడబడతారు. శ్రమలలో దిక్కుతోచక వాటిని ఎదుర్కొనే మనోబలము, ధైర్యము లేక ఆత్మహత్య చేసుకుంటారు. పిరికివారే ఆత్మహత్య చేసుకుంటారు. ఆత్మహత్య పాపము. వారికి జీవితములో ఎదురయ్యే సమస్యలు తట్టుకోవడానికి శక్తి ఉండదు. రక్షింపబడిన దేవుని బిడ్డలకు, విశ్వాసులకు దేవునియందు గొప్ప నిరీక్షణ ఉంది. శ్రమలలో దేవుడు తోడైయుండి ఆ శ్రమలనుండి నిన్ను విడిపిస్తాడు. దేవుని సెలవు లేకుండ మన జీవితములో ఏదీ సంభవించదు. దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి సమస్తము సమకూడి జరుగుతాయి. గనుక దేనికీ భయపడే అవసరములేదు. దేవుని సెలవు లేకుండా నీ తలవెంట్రుకలలో ఒక్కటైనను నేలరాలదు. కాబట్టి నీ విశ్వాసయాత్రలో ధైర్యముగా ముందుకు సాగాలి.

*'నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాననెను.' - యోహాను 16:33*

ఒకసారి వార్తాపత్రికలో ఒకవార్త చదివాను. తల్లి, ఇద్దరు ఆడపిల్లలతో పెద్ద భవనములో ఉంటున్నారు. వారు ధనవంతులు. వారికి ఏ కొదువలేదు. కొద్ది కాలము క్రితము ఆ యింటి యజమానుడు గుండెపోటుతో మరణించాడు. అప్పటి నుండి వారు భయభ్రాంతులకు లోనై పిరికితనముతో ఇంటినుండి బయటకు రాకుండ ఎవరితో కలువకుండ తలుపులు బిగించుకొని లోపలే ఒంటరిగా ఉండేవారు. ఇంట్లో ఉన్న చెత్త కూడ బయట పడవేసేవారు కాదట. ముగ్గురూ ఆహారం లేకుండ కృంగిపోయి చివరకు చనిపోయారు. పిరికితనమనే దయ్యపు ఆత్మచేత బందీలయిపోయి చనిపోయారు. ఇరుగు పొరుగువారు వారు కనబడటము లేదనుకుంటుండగా ఆ భవనము నుండి కుళ్లిపోయిన మురుగువాసన వస్తుండగా వెళ్లిచూస్తే వారి దేహములు కుళ్లిపోయి వాసన కొడుతున్నాయి. వారు తమ సూసైడ్‌నోట్‌లో మాకు అన్నీ ఉన్నాయి గాని జీవితములో బ్రతికే ధైర్యము లేదని వ్రాసారట. పిరికితనముతో ప్రాణములు తీసుకున్నారు. దేవుని కలిగిన మనమెంత ధన్యులము! ఎంతో మంది రక్షింపబడిన దేవుని బిడ్డలు వారి భర్తలను కోల్పోయినా అధైర్యపడక నిరాశ, నిస్పృహలకు లోనవకుండ; నన్ను సృష్టించినవాడు నాకు భర్తయై యున్నాడని ధైర్యము తెచ్చుకొని జీవిత ప్రయాణములో ముందుకు సాగిపోతున్నారు. తల్లి దండ్రియై పిల్లలను పోషిస్తున్నారు. దైవకార్యములు చేస్తున్నారు. విశ్వాసముతో సాగిపోతున్నారు.

దేవుడు నీకు సేవా దర్శనమిస్తే కావలసిన వనరులనిస్తాడు; కుటుంబమునిస్తే దానిని చక్కగా నడిపించే శక్తి, సామర్థ్యమునిస్తాడు. పిల్లలను ఇస్తే వారిని పోషిస్తాడు. నీ మధ్య నీ పిల్లలను ఆశీర్వదిస్తాడు. నీకు ఏ కీడు తగులదనే విశ్వాసముతో ధైర్యముగా ఉండాలి. యేసుప్రభువు పునరుత్థానుడై ఆరోహణమగునప్పుడు - మీరు పరిశుద్ధాత్మ శక్తిని పొందే వరకు యేరూషలేములో కనిపెట్టి యుండుమని శిష్యులకు చెపుతాడు. ఎందుకంటే పరిశుద్ధాత్మ శక్తి లేకపోతే ఓడిపోతాము. సేవ చేయాలన్నా, సంఘము నడిపించాలన్నా, కుటుంబమును నడిపించాలన్నా నీకు పరిశుద్ధాత్మ శక్తి ఎంతో అవసరం. నీ జీవితములో ఎదురయ్యే నిందలు సహిస్తూ, అవమానములు భరిస్తూ, ఆటంకములు పడద్రోస్తూ ధైర్యముగా దేవుని చిత్తము నెరవేర్చాలంటే పరిశుద్ధాత్మతో నింపబడాలి. మనుష్యులు పెట్టే నిందలకు భయపడితే ముందుకు సాగలేవు. పిరికితనము నీలో ఉంటే ఏ పని చేయలేవు. ఉపద్రవములు,

# ఒక్క ఛాన్స్ : బ్రదర్ అనిల్





**విశాఖపట్నం, కంచరపాలెం:** ఎయిర్ పోర్టు బాప్టిస్ట్ చర్చ్ వేదికగా ఉదయం10గం.ల నుంచి జరిగిన సమావేశంలో బ్రదర్ అనిల్ కుమార్ ప్రసంగించారు. ప్రసంగంలో ఒక్కఛాన్స్ ఇవ్వాలని అడిగారు. తదనంతరం నియోజక వర్గాల్లో పోటీ చేస్తున్న వైసిపి అభ్యర్ధులును పరిచయం చేసారు. పాల్గొన్న క్రైస్తవ నాయకులు, విశ్వాసులు వారికోసం ప్రార్ధనలు చేశారు.

**విశాఖపట్నం,గాజువాక:** మన్నా చర్చ్ వేదికగా సాయంత్రం 6గం.నుంచి జరిగిన సమావేశంలోనూ బ్రదర్ అనిల్ కుమార్ ప్రసంగం సాగింది. అక్కడ కూడా ఆ ప్రాంత నియోజకవర్గంలో పోటీచేస్తున్న నాయకుని పరిచయం చేసారు.





యధాలాపంగా నాయకులు ప్రార్ధనలు చేశారు.

గత దశాబ్ద కాలంగా ప్రతి ఎన్నికలప్పుడు ఇలా సమావేశాలు నిర్వహించి పార్టీకి బలం చేకూర్చేలా తమవంతుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు బ్రదర్ అనిల్ కుమార్. ఏం జరగనుందో వేచిచూడాలి.

## నాలుగు సంవత్సరాలు దాటిన సామాజిక సేవలో.. 'శ్రీ మైలాబత్తుల రాజరత్నం మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్'!




**విశాఖపట్నం :** మైలాబత్తుల కుమార్‌బాబు వ్యవస్థాపకులుగానున్న 'శ్రీ మైలాబత్తుల రాజరత్నం మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్' ద్వారా గత నాలుగేండ్లు పైబడి సేవలందిస్తున్నారు. ప్రతి నెలా అనాద వృద్ధులకు పెన్షన్లు ఇస్తుంటారు ట్రస్ట్ వారు. ఆ సందర్భంలోనే వారికి భోజన సదుపాయాలతోబాటు యేసుని గురించి సువార్తనూ వినిపించుట ట్రస్ట్ వారి ప్రత్యేకత! కేవలం సొంత సొమ్ములతో కుమార్‌బాబు ప్రారంభించిన ట్రస్ట్ పరిచర్యలు ప్రతినెలా విస్తరించబడుతున్నాయి. జిల్లాలు దాటేలానూ సేవలందించుటలో కుమార్‌బాబు ఎంతైనా అభినందనీయులన్న సాక్ష్యం పొందారు.

రాబోవు రోజుల్లో ఈ ట్రస్ట్ కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు తగు ప్రణాళిలేస్తూ ముందుకు సాగుతున్నారు. అందుకై పాల్గొన్న సేవకుల్ని, విశ్వాసుల్ని ప్రార్ధించమనీ వారు కోరుతున్నారు.

● యేసు అంటే ఖాళీ సిలువేనా? (అది చెక్కో లేక ఇనుపముక్కో స్తోమతుంటే వెండి బంగారాలో అవచ్చుగాక!)

● పరిశుద్ధాత్మ అంటే పావురం (పక్షి) అని చూపుతూ చెప్పే దౌర్భాగ్యపు బోధలు ఇంకెంతకాలం? బోధకులారా మీరు మారరా? విశ్వాసుల్ని మారనివ్వరా?

**యేసుక్రీస్తుని కలిగున్నవారిని ఎవరూ మోసగించలేరు! వారు ఎవర్నీ మోసం చేయరు!!**

**..అవునా? కాదా? ఆలోచించాలి!** – బ్రదర్ వైకెయార్, హోలీ బైబ్లిసిస్ట్.




❖ క్రీ.శ. 1905 లో అల్బర్ట్ ఐన్‌స్టీన్ సాపేక్షసిద్ధాంతాన్ని (థియరీ ఆఫ్ రిలెటివిటీ) ప్రతిపాదించాడు.
క్రీ.శ. 1919లో అంతర్జాతీయ కార్మిక సంస్థ స్థాపన.

**ఏప్రిల్ 11**

❖ క్రీ.శ. 1633లో భూమి గుండ్రంగా ఉందన్న కోపర్నికస్ సిద్ధాంతాన్ని బలపరచిన గెలీలియో గెలీలీని రోమ్‌లో మత పెద్దలు విచారించడం మొదలుపెట్టారు.

❖ క్రీ.శ. 1861లో అమెరికా అంతర్యుద్ధం ప్రారంభం. అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన అబ్రహాం లింకన్ (రిపబ్లికన్) బానిసత్వాన్ని పొడిగించేది లేదనీ, పైపెచ్చు నిషేధిస్తామనీ ప్రకటించడంతో ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 11 రాష్ట్రాలు 'కాన్ఫెడరేట్ స్టేట్స్ ఆఫ్ అమెరికా' పేరుతో ఏకమై అమెరికా నుంచి విడిపోయాయి. నాలుగేళ్ల పాటు సాగిన ఆ అంతర్యుద్ధంలో లింకన్ నాయకత్వంలోని అమెరికా యూనియన్ గెలిచి బానిసత్వాన్ని రద్దు చేసింది.

**ఏప్రిల్ 12**

❖ క్రీ.శ. 1865లో వాషింగ్టన్‌లోని ఫోర్డ్ థియేటర్‌లో నాటకం చూస్తున్న అమెరికా అధ్యక్షుడు అబ్రహాం లింకన్‌ను జాన్‌విల్కీస్ బూత్ వెనక నుంచి తుపాకీతో కాల్చాడు. మార్నాడు ఉదయం 7.22కు లింకన్ మరణించినట్లు ప్రకటించారు.

❖ క్రీ.శ. 1891లో భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ జననం.

**ఏప్రిల్ 14**

❖ క్రీ.శ. 1945 రెండో ప్రపంచయుద్ధం – ఇటలీలోని జర్మనీ సైన్యం అమెరికా, రష్యా, బ్రిటన్ తదితర దేశాల నేతృత్వంలోని సంకీర్ణ సైన్యానికి బేషరతుగా లొంగిపోయింది. దీనితో పరాజయం పరిపూర్ణమనుకున్న హిట్లర్ మనసులో ఏం ఆలోచించుకున్నాడో ఏమో... అప్పటికి చాలా ఏళ్లుగా సన్నిహితంగా ఉంటున్న ఇవాబ్రౌన్‌ను పెళ్లిచేసుకున్నాడు. తన ఆస్తులన్నీ పార్టీకి చెందాలని ఆఖరి విల్లు, పొలిటికల్ టెస్టిమెంట్లు చేయించాడు. తాను ఎలా ఆత్మహత్య చేసుకోవాలో సూచించామని వ్యక్తిగత వైద్యుడు వెర్నర్ హస్సేను అడగ్గా సైనేడ్ (విషం) తీసుకుని, తలపై తుపాకీతో కాల్చుకోవాల్సిందిగా అతను సూచించాడు. ఆ సలహా మేకు జర్మనీ డెత్‌స్క్వాడ్ 'ఎస్సెస్' నుంచి సైనేడ్ క్యాప్యూల్స్ తెప్పించాడు.

**ఏప్రిల్ 29**

❖ క్రీ.శ.1870 భారతీయ చలన చిత్ర పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే జననం.

**ఏప్రిల్ 30**




*Grant thee according to thine own heart, and fulfill all thy counsel. Ps. 20:4*

**NGO CONSULTENCY**

Under the Amen Society Patron (NGO)

-: OUR SERVICES / DOCUMENTATIONS :-

1. Society, Association, Federation, Foundation, Trust.
2. PAN, 12A, 80G & FCRA Applications.
3. Web Creations & Renewals.
4. Society Renewals & Amendment Procedures.
5. Accounts & Audit, IT Returns File Undertaken.
6. Church & Pastors necessities.
7. Minutes Register Work, Annual Reporting.
8. General Documents.

Contact: Rev. P. Prabhudas B.A. B.D
Email: prabhudasp2@yahoo.com

PRAISE THE LORD
Cell: 9494026841



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.